# తెలంగాణ తేజ

పబ్లికేషన్స్ : తెలంగాణ

National telugu Daily





సంపుటి : 19 | సంచిక : 312 | శనివారం 9-08-2025 | Chief Editor : L. Swamy Rao | పేజీలు : 4+ 8 | వెల : 2


కాళేశ్వరం కమిషన్ నివేదిక

## మాకూ ఇవ్వండి

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసి విజ్ఞప్తి చేసిన హరీశ్



**హైదరాబాద్, ఆగస్టు 8:** కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన 665 పేజీల నివేదిక ప్రతులను తమకు కూడా ఇవ్వాలని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావును కలిసి విజ్ఞప్తి చేశారు. మాజీ సీఎం కేసీఆర్ తరఫున, హరీశ్ రావు తరఫున రెండు వినతి పత్రాలను సీఎసకు అందజేశారు. సీఎసను కలిసిన వారిలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, బండారు లక్ష్మారెడ్డి ఉన్నారు.

## సంజయ్‌కు 48 గంటల గడువు!

ఫోన్ ట్యాపింగ్‌పై వ్యాఖ్యలు వెనక్కు తీసుకోవాలి..

క్షమాపణ చెప్పకుంటే కోర్టుకు ఈడుస్తా: కేటీఆర్

**హైదరాబాద్, ఆగస్టు 8:**

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ తనపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రిగా పని చేయడమంటే ఢిల్లీ బాసులకు చెప్పులు మోసినంత ఈజీ కాదని అన్నారు. మీడియా హెడ్‌లైన్లు, చీప్ పబ్లిసిటీ కోసం సంజయ్ వీధి నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. తన ఆరోపణల్లో ఒక్క శాతం నిజం ఉన్నా నిరూపించాలని, లేకుంటే 48 గంటల్లోపు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయనకు లీగల్ నోటీసు పంపిస్తున్నానని, 48 గంటలలో స్పందించకుంటే కోర్టుకు ఈడుస్తానని హెచ్చరించారు. కేంద్రం ఆమోదించక ముందే 42 శాతం బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ సంబరాలు ఎందుకు చేసుకుందో రాహుల్‌గాంధీ సమాధానం చెప్పాలని కేటీఆర్ ప్రశ్నించారు.

# ఆ నంబరు అమిత్ షాదే!





కేంద్ర హోం మంత్రితో మాట్లాడిన మాటలూ వినేశారా?

నడ్డా, సంతోష్‌లతో జరిగిన సంభాషణలూ విన్నారు!

బండి సంజయ్ ముందు ముగ్గురి నంబర్లు ఉంచిన సిట్

అవాక్కయిన కేంద్ర మంత్రి.. 'సిట్‌తో తేలదు.. సీబీఐకి ఇస్తేనే కేసు కొలిక్కి'.. సంజయ్‌తో పోలీసు అధికారులు?

**హైదరాబాద్, ఆగస్టు 8:** ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు హాజరైన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్.. విచారణాధికారులు ఇచ్చిన ఫోన్ నంబర్లు చూసి ఆశ్చర్యపోయినట్లు తెలిసింది. గతంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన సమయంలో ఆయన పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి బి.ఎల్.సంతోష్‌తో పలుమార్లు మాట్లాడారు. శుక్రవారం విచారణ సందర్భంగా ఈ ముగ్గురు అగ్రనేతల ఫోన్ నంబర్లను సిట్ అధికారులు సంజయ్ ముందుంచారు. ఆ నంబర్లు ఎవరివని అడగడంతో సంజయ్ అవాక్కయినట్లు తెలిసింది. కేంద్ర హోం మంత్రి, పార్టీ అగ్రనేతలతో తాను మాట్లాడిన మాటలు కూడా విన్నట్లు తెలియడంతో దిగ్భ్రాంతికి గురైనట్లు సమాచారం. అలాగే పార్టీకి విరాళాలు అందించినవారి నంబర్లు కూడా వెల్లడించిన సిట్ అధికారులు.. వారి ఫోన్లనూ ట్యాప్ చేసినట్లు సంజయ్‌కు తెలిపారని బీజేపీ వర్గాలు పేర్కొన్నాయి.

నల్లగొండ, పాలమూరు జిల్లాల్లో

## భారీ వర్షం

చౌటుప్పల్‌లో ప్రవాహంలో చిక్కుకున్న కారు..

వాహనంలో ఏడుగురు

తాడు సాయంతో అందర్నీ బయటకు తీసిన స్థానికులు



**హైదరాబాద్, ఆగస్టు 8:**
రాష్ట్రంలో శుక్రవారం కొన్నిచోట్ల వర్షం పడింది. మహబూబ్‌నగర్, నల్లగొండ ఉమ్మడి జిల్లాల్లో భారీగా వర్షం కురిసింది. యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)లో 15.95 సెం.మీ వర్షపాతం నమోదైంది. నల్లగొండ శాలిగౌరారంలో 13.99, అడ్డగూడూరు మండలంలో 13.25, మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో 12.3 సెం.మీ వర్షపాతం నమోదైంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని మూసీ ఉధృతంగా ప్రవహిస్తోంది. వలిగొండ మండ లం సంగెం గ్రామ పరిధిలో సంగెం–బొల్లెపల్లి గ్రామాల మధ్య ఉన్న కల్వర్టు పైనుంచి వరద నీరు ప్రవహిస్తుండటంతో ముందస్తుగా రాకపోకలు నిలిపివేసి గస్తీ ఏర్పాటు చేశారు. ఈ మార్గం నుంచి చౌటుప్పల్, భూదాన్‌పోచంపల్లి, వలిగొండ పరిసర ప్రాంత ప్రజలు భువనగిరి వెళ్లలేకపోతున్నారు. బీబీనగర్ మండలం రుద్రవెల్లి లోలెవల్ బ్రిడ్జి వద్ద మూసీ ప్రవాహాన్ని కలెక్టర్ హనుమంతరావు పరిశీలించి మూసీ ఆయకట్టు రైతులు అప్రమత్తంగా ఉం డాలని సూచించారు. కాగా, భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం నేలపట్ల వద్ద ఓ కారు ప్రవాహంలో చిక్కుకుపోయింది. ఆరు, మూ డేళ్ల వయసున్న చిన్నారులు సహా ఏడుగురు కారులోంచే డయల్100కు కాల్ చేశారు. కొద్దిసేపటికే స్థానికులొచ్చి తాడు సాయంతో కారులోంచి అందర్నీ ఒడ్డుకు చేర్చారు. ఎగువన కురుస్తున్న వర్షాలు, ఆల్మట్టి ప్రాజెక్టు నుంచి నీరు వదలడంతో శ్రీశైలం ప్రాజెక్టులోకి స్వల్పంగా వరద పెరిగింది. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 83వేల క్యూసెక్కుల వరద వస్తోంది. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 215 టీఎంసీలు కాగా ప్రస్తుతం 182.21 టీఎంసీలకు చేరింది. ఆల్మటికి 33 వేలు, నారాయణపూర్ ప్రాజెక్టుకు 65 వేల క్యూసెక్కుల నీరు వస్తోంది. జూరాల ప్రాజెక్టుకు 52 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా విద్యుదుత్పత్తి ద్వారా 37,358 క్యూసెక్కులను శ్రీశైలానికి విడుదల చేస్తున్నారు. సుంకేసులలోకి 39 వేల క్యూసెక్కుల వరద వస్తోంది. నాగార్జునసాగర్‌లోకి 43,999 క్యూసెక్కులు చేరుతోంది. అంతేనీటిని దిగువకు వదులుతున్నారు. సాగర్ నీటిమట్టం 589.10 అడుగులకు చేరుకోవడంతో కుడికాల్వ ద్వారా 5,598, ఎడమకాల్వ ద్వారా 7,353 క్యూసెక్కులు వదులుతున్నారు.

## ప్రతీ చుక్క వరద మూసీకి చేరాలి

చెరువులు, నాలాల్ని మూసీకి అనుసంధానించాలి

హైదరాబాద్ వర్షాలపై సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 8:**
హైదరాబాద్ మహా నగరంలో భారీ వర్షాలు కురిసినా తట్టుకునేందుకు వీలుగా వ్యవస్థలన్నింటినీ ప్రక్షాళన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. మూసీ పునరుజ్జీవనమే మనకున్న చక్కటి పరిష్కార మార్గమని చెప్పారు. వరద నీటి ప్రవాహానికి ఉన్న అడ్డంకులన్నీ తొలగించి, భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. వర్షాలతో నగరం అతలాకుతలం కాకుండా ఉండేందుకు, జనజీవనం అస్తవ్యస్తం కాకుండా ఉండేందుకు యుద్ధ ప్రాతిపదికన శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరముందని చెప్పారు. తాగునీరు, వరద నీరు, డ్రైనేజీలు, ట్రాఫిక్ వ్యవస్థలను మరో వందేళ్ల అవసరాలను అంచనా వేసుకొని అభివృద్ధి చేయడానికి కొత్త ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఢిల్లీ నుంచి శుక్రవారం హైదరాబాద్ చేరుకున్న ముఖ్యమంత్రి ముందురోజు రాత్రి నగరంలో కురిసిన వర్షం, తలెత్తిన ఇబ్బందులు, వాటిని అధిగమించే ందుకు అనుసరించాల్సిన విధానాలపై అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహిం చారు. అన్ని విభాగాల అధికారుల అభిప్రాయా లను తీసుకున్నారు. హైదరాబాద్‌లో గురువారం రాత్రి ఏకంగా 15 సెంటీమీటర్ల వర్షం కురిసింది. ట్రాఫిక్ స్తంభించింది. లోతట్టు ప్రాంతాలకు వరద ముంపు పరిస్థితి ఏర్పడింది. తక్కువ వ్యవధిలో ఎక్కువ వర్షం పడటంతో జనజీవనం అస్తవ్యస్తం అయ్యింది. మూడు నాలుగు నెలల వర్షం మొత్తం ఒకే రోజున కుమ్మరించటంతో ఇబ్బందులు వచ్చాయనే అంశం చర్చకు వచ్చింది. వాతావరణ మార్పులే అందుకు ప్రధాన కారణమని, అందుకు తగినట్లుగా నగరంలో అన్ని వ్యవస్థలను ఆధునికీకరించాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. ఇప్పుడున్న రోడ్లు, డ్రైనేజీలు 5 సెంటీమీటర్ల వర్షం పడితే తట్టుకునే పరిస్థితి లేదని, ఒక్కోసారి కొన్నిచోట్ల 20 సెంటీమీటర్ల వర్షం నమోదవుతోందని ప్రస్తావించారు. హైదరాబాద్‌లో గురువారం రాత్రి కేవలం 4 గంటల వ్యవధిలోనే కొన్ని ప్రాంతాల్లో 15 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందని, జీహెచ్ఎంసీ పరిధిలో 16 శాతం అధికంగా వర్షపాతం నమోదైందని తెలిపారు. ఎంత వర్షం పడినా నగరంలో ఎక్కడా నీరు నిలబడకుండా, వరద నీటితో ముంపునకు గురవకుండా, లోతట్టు ప్రాంతాల ప్రజలు కూడా సురక్షితంగా ఉండేలా పకడ్బందీ విధానాన్ని అమలు చేయాలన్నారు. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టును వెంటనే చేపట్టాలని ఆదేశించారు. హైదరాబాద్‌లో 55 కిలోమీటర్ల పొడవునా మూసీని పునరుద్ధరిం చటం ద్వారా పరివాహక ప్రాంతంతో పాటు నగరంలో ఉన్న అన్ని ప్రాంతాలు, కాలనీలన్నీ సురక్షితంగా ఉంటాయని చెప్పారు. వరదనీటి ప్రవాహానికి అడ్డంకులు ఉన్నందునే నగరంలో ప్రస్తుత పరిస్థితి తలెత్తిందని అధికారులు అన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్‌లోని వరదనీరు అన్ని వైపుల నుంచి మూసీకి చేరేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. హుస్సేన్ సాగర్, దుర్గం చెర్వు, మీర్ ఆలంతో పాటు ప్రతీ చెరువు, కుంటలను నాలాల ద్వారా మూసీకి అనుసంధానం చేయాలని సూచించారు.

# ఓట్ చోరీపై దేశవ్యాప్త ఉద్యమం

## జయప్రకాశ్ నారాయణ్ 'సంపూర్ణ విప్లవం' స్థాయిలో నిర్మాణానికి 'ఇండియా' యోచన

దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన..రాహుల్ గాంధీ 'ఓట్ చోరీ' ప్రజెంటేషన్

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** దేశవ్యాప్తంగా వివిధ మార్గాల్లో ఓట్లను కొల్లగొట్టేందుకు బీజేపీతో ఎన్నికల సంఘం కుమ్మక్కు అయిందన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపణలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. కర్ణాటకలోని బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ స్థానం, దాని పరిధిలోని మహదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్ ఓటర్ల జాబితా ఆధారంగా ఆయన ఇచ్చిన 'ఓట్ చోరీ' ప్రజెంటేషన్‌కు మంచి స్పందన వచ్చిందని ఇండి కూటమి భావిస్తోంది. దీనిని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లి, బీజేపీని ఎండగట్టేందుకు సిద్ధమైంది. గతంలో ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా జయప్రకాశ్ నారాయణ్ నిర్మించిన 'సంపూర్ణ విప్లవం' ఉద్యమం తరహాలో దేశవ్యాప్తంగా ప్రజా ఆందోళనను లేవనెత్తాలని ఇండి కూటమి నేతలు నిర్ణయానికి వచ్చినట్టు తెలిసింది.

కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని, ఎన్నికలు జరగనున్న బిహార్‌లో దూకుడుగా వ్యవహరించాలని భావిస్తున్నట్టు సమాచారం. గురువారం సాయంత్రం రాహుల్ నివాసంలో విందు భేటీలో పాల్గొన్న కూటమి నేతలంతా.. ఎన్నికల సంఘంపై రాహుల్ దాడి తీరును ప్రశంసించినట్టు తెలిసింది. రాహుల్ చేసిన ఆరోపణలు విపరీతంగా ప్రజల్లోకి వెళ్లడం, సాధారణ ప్రజలు దీనిపై మాట్లాడుకోవడం, సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం లభించడంపై అన్ని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. రాహుల్ ఆరోపణలు ప్రజల్లో ఏమాత్రం ప్రభావం చూపినా.. బీజేపీ పట్ల వ్యతిరేకతగా మారే అవకాశం ఉందని నేతలు అంటున్నారు. 2జీ కుంభకోణంతో



నష్టం కేవలం ఊహాత్మకమేనని అప్పట్లో కాంగ్రెస్ నేతలు వాదించినా... కాంగ్రెస్ వేలకోట్ల అవినీతికి పాల్పడినట్టు ప్రజల్లోకి వెళ్లిందని, అది బీజేపీకి అనుకూలంగా మారిందని చెబుతున్నారు. ఇప్పుడు బీజేపీ ఓట్ల చోరీ చేయకపోయినా.. ప్రజల్లో ఆ అభిప్రాయం కలిగించడంలో కాంగ్రెస్ సఫలమైతే బీజేపీ దాని పర్యవసానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని పేర్కొంటున్నారు. రాహుల్ ఆరోపణలు, ప్రజెంటేషన్‌పై ప్రభుత్వవర్గాల్లో, మంత్రిత్వ కార్యాలయాల్లో విస్తృతంగా చర్చలు జరుగుతున్నట్టు ఓ అధికారి తెలిపారు. నిజానికి రాహుల్ లేవనెత్తిన అంశాలు.. దేశవ్యాప్తంగా స్థానికంగా జరుగుతున్నవేనని పేర్కొన్నారు. గ్రామాల్లో ఇంటి నంబర్లు సరిగా ఉండవని, అధికారులు ఏదో ఒకటి రాసుకుంటారని, దాన్ని బట్టి బీజేపీతో ఎన్నికల కమిషన్ కుమ్మక్కైనట్లు భావించలేమని స్పష్టంచేశారు.

## పేదోడి కళ్లల్లో ఆనందం చూడాలి:పొంగులేటి

**హనుమకొండ టౌన్, ఆగస్టు8 :** పేదోడి కళ్లల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఆయన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం కాళోజీ కళాక్షేత్రంలో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం.. పేదల ప్రభుత్వమని, సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పేదల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం



గత ప్రభుత్వంలో ప్రజాధనాన్ని ఖర్చు చేసి పేదల కల, ఆశలను నెరవేర్చలేదని విమర్శించారు. రానున్న మూడేళ్లలో రాష్ట్రంలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించే లక్ష్యంతో పభ్రుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా సుమారు 17 లక్షల పాత కార్డులు ఉండగా, ఆరు లక్షల కొత్తగా రేషన్ కార్డులు అందించామన్నారు. శ్రావణ శుక్రవారం రోజు 592 మంది మహిళలకు ఇళ్ల పట్టాలు ఇవ్వడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు.

# ఈ నెల 20 న దుబ్బాకలో “బీసీల సింహ గర్జన”



**తెలంగాణ తేజ ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో**

స్థానిక సంస్థల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాకే ఎన్నికలు నిర్వహించాలనే డిమాండ్ తో ఈ నెల 20 , బుధవారం రోజున ఉదయం 10 గంటలకు స్థానిక “కోమటిరెడ్డి రజనీకాంత్ రెడ్డి “ఫంక్షన్ హాల్ లో భారీ సభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభకు దుబ్బాక నియోజకవర్గం లోని అన్ని మండలాలకు చెందిన బీసీ ముఖ్య నాయకులు అందరూ హాజరై సభను విజయవంతం చేయాలని బీసీ ముఖ్య నాయకులు కోరడం జరిగింది, కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ మాట తప్పి బిజెపిపై భారం వేస్తూ మడమతిప్పి బీసీలను అన్యాయం చేయాలని చూస్తున్న ఈ తరుణంలో బిజెపి కూడా మేము బీసీ వాదానికి కట్టుబడి ఉంటామని చెప్పి” ముస్లిం రిజర్వేషన్ల “పేరుతోటి బీసీ రిజర్వేషన్లను అనగదొక్కాలని చూస్తున్న ఈ తరుణంలో దుబ్బాక నియోజకవర్గం లోని బీసీ లందరూ ఏకమై పోరాటం దిశగా ముందుకు సాగాల్సిన అవసరం ఉంది, ఉద్యమాల గడ్డ అయినటువంటి దుబ్బాక నుండే మరొక ఉద్యమం కూడా ప్రారంభమవుతుంది కేంద్రం లో బిజెపి పేరు చెప్పి,లేదా కోర్టులు,కేసుల పేరు చెప్పి రేవంత్ సర్కార్ రాజ్యాంగబద్ధంగా బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వకుండా పార్టీ తరపున ఇస్తామని తప్పించుకుంటే మాత్రం ఊరుకునే ప్రసక్తి లేదని బీసీ నాయకులు హెచ్చరించడం జరిగింది, బాధ్యతాయుతంగా కేంద్ర లో ,రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి బిజెపి ,కాంగ్రెస్ సర్కారు లకు బీసీల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే ఎట్టి పరిస్థితుల్లో కారణాలు చెప్పకుండా 42 శాతం బీసీలకు రిజర్వేషన్లతోటి మాత్రమే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వేయాలని ఈ సందర్భంగా బీసీ నాయకులు డిమాండ్ చేశారు.....! లేనిపక్షంలో కాంగ్రెస్, బిజెపి లను ప్రజాక్షేత్రంలో ఎండగడతామని హెచ్చరించారు.....!ఈ సమావేశంలో దుబ్బాక నియోజకవర్గం లోని అన్ని మండలాల బిసి ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది....




## దళిత మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన

# ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిని దుబ్బాకలో తిరగనీయం

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**తెలంగాణ తేజ ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో**

దళిత మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పై కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు ఆగ్రహం వ్యక్తం చేశారు. దుబ్బాకలో క్యాంపు కార్యాలయం లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓట్లకు డబ్బులు పంచి గెలిచి, అహంకారంతో కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాక నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని, కేవలం సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు తొత్తుగా వ్యవహరించడం జరిగిందన్నారు. డబ్బుందనే అహంకారంతో కలెక్టర్లపై, దళిత మంత్రులపై ఇష్టనుసారంగా మతిభ్రమించినట్లు కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. సత్యం రామలింగరాజు, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి సొమ్మును కూడబెట్టుకున్న ప్రభాకర్ రెడ్డి నేడు విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే, మంత్రులపై మరోసారి విమర్శలు చేస్తే కొత్త ప్రభాకర్ రెడ్డి ఎక్కడ తిరిగిన అడ్డుకొని బుద్ధి చెప్తామన్నారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డితో కలిసి అధికారులపై జూలం ప్రదర్శించడం సరైంది కాదన్నారు. పదవికి వన్నె తెచ్చే విధంగా బక్కి వెంకటయ్య నడుచుకోవాలని చెరుకు శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ఇట్టి కార్యక్రమంలో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొంగర రవి, నగర పంచాయతీ అధ్యక్షుడు యేసు రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాతూరు వెంకటస్వామి గౌడ్, గడ్డం శ్రీనివాస్ గౌడ్, మచ్చ శ్రీనివాస్ కార్యకర్తలు పాల్గొన్నారు...

# దళితుల పై పోలీసుల దాడి పై సమగ్ర దర్యాప్తు చేయాలి

### రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అదేశం



**తెలంగాణ తేజ ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో**

చేగుంట మండలం బోనాల కొండాపూర్ దళితుల పై పోలీసుల చెసిన దాడి పై సమగ్ర దర్యాప్తు జరపాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. మెదక్ జిల్లా చేగుంట మండలం బోనాల కొండాపూర్ దళితుల పై బైంసా, చేగుంట పోలీసులు చెసిన దాడి పై శుక్రవారంనాడు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య విచారణ జరిపారు. ఈసందర్భంగా పోలీసుల దాడి పై బాధితులు చంద్రం, రత్న ,సంజివ్,గ్రామస్తులు వివరించారు. మప్టిలో వచ్చిన పోలీసులు మా కుమారుడు సురేష్ ను పెట్రోల్ తీసుకురమ్మని పొన్ చెయించి పిలిపించుకొని చిత్రహింసలకు కు గురి చేసిన వారిని పట్టుకొనికి ప్రయత్నించగా ఇద్దరు పారిపోయి ఒకరు దొరికితే పోలీసులు అని చెప్పగానె గ్రామ పెద్దలకు అప్పజెప్పగా చేగుంట పోలీసులకు సమాచారం ఇవ్వగా ఎస్.ఐ.చైతన్య రెడ్డి ఎలాంటి విచారణ చేయకుండా నే లాఠి చార్జి చేశారని ,బూతులు తిట్టారని,బాధితులు కన్నిటి పర్యంతమయ్యారు.మహిళ పోలీసులు లేకుండా నే తనను అరెస్టు చెసి తల వెంట్రుకలు పట్టి లాగరని బాధితురాలు రత్న వివరించారు. స్టేషను లో కులం పేరుతో దూషించి అత్యాచారం చెయిస్తాని ఎస్.ఐ బెదిరింపులకు పాల్పడ్డారని తెలిపారు. దళితులంటె పోలీసులు ఎమైన చేయచ్చు నా అని బాధితుడు చంద్రం ప్రశ్నించారు. మప్టిలో వచ్చి బైంసా పోలీసుల పై దొంగలాగా దళితయువకుడి పై దాడి చేశారని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ వివరించారు. చేగుంట ఎస్.ఐ దళిత వాడ పై పడి దౌర్జన్యానికి పాల్పడ్డారని చర్యలు తీసుకొవాలని కమిషన్ చైర్మన్ కు వివరించారు. తుప్రాన్ డిఎస్ పి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ తమకు సమాచారం లేకుండా బైంసా ఐడి పార్టి పోలీసులు బి.కొండాపూర్ కు మైనర్ బాలిక కిడ్నాప్ కేసులో నిందితుల కొరకు వచ్చారని ఈ సందర్భంగా జరిగిన పరస్పర దాడి పై విచారణ వ్యక్తం చేస్తున్నట్లు ప్రకటించారు. పోలీసుల పై దాడి చేయడం వారికి గాయాలు కావడంతోనె వివాదం జరిగినదని పోలీసులకు కొన్ని అధికారాలు వున్నాయని చెప్పగా డిబిఎఫ్ నేత శంకర్ చట్ట ప్రకారం పోలీసులకు కొట్టె అధికారం లేదని ఒక వైపు ఫ్రెండ్లి పోలీసులమని చెప్పుకుంటా దళితుల పై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.బాధితుల పై బనాయించిన అక్రమ కేసులను ఎత్తివేయాలని,పోలీసుల వెధింపుల కు మైసయ్య మరణించినందున పోలీసుల పై హత్య నేరంతో పాటు,ఎస్సీ,ఎస్టి అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసులు నమోదు చెయాలని చైర్మన్ కు విన్నవించారు.అందరి వాదనలు ఒపిక గా విన్న రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ బైంసా పోలీసుల తప్పిదం,చేగుంట పోలీసుల అతి ఉత్సాహం వల్ల నే దళితుల పై దాడి జరిగినదని ఈ సంఘటన పై సమగ్ర దర్యాప్తు జరపాలని పోలీసులను అదేశించారు. దాడి బాధకరమని విచారం వ్యక్తం చేశారు.జిల్లా ఎస్.పి,కలెక్టర్ లతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధిత కుటుంబాన్ని అదుకొవాలని తుప్రాన్ ఆర్డిఓ జయచంద్రారెడ్డి,చేగుంట తహసీల్దారు శ్రీ కాంత్ లను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో రామయం పేట సి.ఐ,వెంకట రాజం,దళిత సంఘాల నాయకులు దుబాషి సంజివ్,సామల అశొక్, కొండి స్వామి,బ్యాగరి వేణు,బండారు రాజు ,పుట్ట రాజు, గ్రామ నాయకులు రాజిరెడ్డి,శ్రీ నివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం తిమ్మాపూర్ లో ప్రజల అవస్థల పాలు



**తెలంగాణ తేజ ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో**

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామ పరిధిలో రైతులు అవస్థలు యూరియా కోసం అవస్థల పాలవుతున్నారు . ప్రొద్దున నుండి షాపు దగ్గర పడిగాపులు కాసి ప్రతి మనిషికి రెండు బస్తాల చొప్పున యూరియా రైతులకు అందచేస్తున్నారు. రైతులు అన్నం తినకుండా పొద్దున వచ్చి యూరియా కోసం బాధలు అవస్థల పాలవుతున్నారు. ప్రభుత్వం యూరియా నిల్వలు ఉన్నాయని చెబుతున్నది కానీ డీలరు రైతులకు యూరియాను అందించకుండా ఇబ్బందుల పాలు చేస్తున్నారు. తిమ్మాపూర్ గ్రామంలో ఉన్న ఫర్టిలైజర్ లో అప్పనపల్లి మీరాపూర్, పెద్ద గుండవెల్లి, అందే కొండాపూర్ ధర్మారం మల్లికుంట దోర్నాల ప్రజలందరూ బారులు తీరారు. పనిచేసుకునే వేళ యూరియా అందుబాటులో లేకపోవడం పట్ల రైతులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. రైతులందరూ ప్రభుత్వాన్ని యూరియా నిల్వలు అందుబాటులో ఉంచాలని కోరారు. రైతులు ఆటకారి ప్రవీణ్ చిన్ని వెంకటరెడ్డి సద్ది రవీందర్ రెడ్డి, నక్కల నర్సారెడ్డి ప్రభుత్వం యూరియా నిల్వలు ఉంచాలని కోరారు.

## రక్షక బంధన్ కడుతూ నువ్వు నాకు రక్ష నేను నీకు రక్ష మనమిద్దరం దేశానికి ధర్మానికి రక్ష

**ఓదెల తెలంగాణ తేజ న్యూస్ ఆగస్టు 8**



పెద్దపెల్లి జిల్లా: ఓదెల మండలం: పోత్కపల్లి గ్రామంలో బిజెపి నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ముందస్తు రక్షాబంధన్ వేడుకలు. పోత్కాపల్లి వశిష్ట స్కూల్లో లక్ష్మీదేవి పూజ లో పాల్గొని అనంతరం విద్యార్థినిలు విద్యార్థులకు రాఖీ కడుతూ నువ్వు నాకు రక్ష నేను నీకు రక్ష మనమిద్దరం దేశానికి ధర్మానికి రక్ష అంటూ రక్షక బంధన్ కట్టించుకున్న విద్యార్థులు రాఖి పండుగ అంటే సాంప్రదాయబద్దంగా తోబుట్టు ఆడపడుచులు అన్నయ్యలకు తమ్ములకు రాఖీ కట్టడం అంటే అన్నా చెల్లెల అనుబంధం జన్మజన్మల రుణనుబంధం రక్షాబంధన్ సోదరీమణులతో రాఖీ కట్టించుకొని తనని మన తోబుట్టు లాగా మన అక్కాచెల్లెళ్ల రూపాన్ని మహిళలు ఎవరైనా మన అక్క చెల్లె లాగా భావిస్తూ సమాజంలో మహిళలను కాపాడుకోవడమే మన సాంప్రదాయం ఈ కార్యక్రమంలో రక్షక బంధన్ కట్టించిన బిజెపి నాయకులు మరియు వశిష్ట స్కూల్ విద్యార్థులు ఈ కార్యక్రమంలో బీజేవైఎం పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి పుల్లూరు పృథ్వీరాజ్. పుప్పాల రమేష్,సిరిసేటి వీరస్వామి గౌడ్,బండారి చిన్న సమ్మయ్య రెడ్డి, శంకర్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మీయ అనుబంధానికి ప్రతీక రక్షా బంధన్

**- జిల్లా ప్రజలకు రక్షా బంధన్ రాఖి పౌర్ణమి శుభాకాంక్షలు...**

**- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

**తెలంగాణ తేజ ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో**



సిద్దిపేట జిల్లా ప్రజలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు  రాఖీ పౌర్ణమి రక్షా బంధన్ పర్వదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా హరీష్ రావు గారు మాట్లాడుతూ అక్కాతమ్ముళ్ల, అన్నాచెల్లెళ్ల అనుబందానికి ప్రతీక ఈ రక్షా బందన్ అని అన్నారు.. ఈ మంచి అనుబంధాన్ని ఆప్యాయతను పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవలని ఆకాంక్షించారు. ఈ పండుగను అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారని చెప్పారు. అక్కతమ్ముళ్ల, అన్నా చెల్లెల ఆత్మీయ అనుబంధానికి ప్రతీక అని.. సోదరుడు సోదీరిమణుల అనురాగానికి సంకేతమైన ఈ పండుగను కుటుంబ సభ్యులందరూ కలిసి సంతోషంగా జరుపుకోవాలని కోరుకుంటునన్నారు.

# దుర్గ భవాని దేవాలయంలో వరలక్ష్మీ వ్రతాలు

**ప్రత్యేక పూజలు నిర్వహించిన మహిళా భక్తులు**



**మందమర్రి ఆగస్టు 08 (తెలంగాణ తేజ న్యూస్)**

దుర్గ భవాని దేవాలయంలో వరలక్ష్మి వ్రతం పూజ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మందమర్రి ఏరియా కెకె 1 సిఎస్పి దుర్గ భవాని దేవాలయంలో శుక్రవారం ఆలయ ప్రధాన అర్చకుడు నర్సింగ్ భవాని ఆధ్వర్యంలో వరలక్ష్మి వ్రతం పూజ కైకర్యాలను మహిళా భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారు. శ్రావణమాసం అందులోనూ అమ్మవారికి ప్రీతిపాత్రమైన శుక్రవారం రోజు వరలక్ష్మి వ్రతం పూజలు నిర్వహించడంతో మహిళా భక్తులు వందలాదిగా తరలివచ్చి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి వ్రత దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి నర్సింగ్ భవాని మాట్లాడుతూ, దేవాలయం ప్రారంభమైన మొదటి నుండి అర్చకుడిగా అమ్మవారికి సేవలు చేస్తున్నానని, 20 సంవత్సరాల నుండి శ్రావణమాసంలో  శుక్రవారం వరలక్ష్మి వ్రతం పూజలను భక్తులచే చేపిస్తూ సంతృప్తి పొందుతున్నానని అన్నారు. ఈ వ్రతంలో పాల్గొన్న మహిళలు కోరుకున్న కోరికలు నెరవేరుతాయని, అష్ట ఐశ్వర్య ఆరోగ్యాలు సిద్ధిస్తాయన్నారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన ప్రసాద తీర్థాలను స్వీకరించి భక్తులందరూ దేవీ కృపకు పాత్రులయ్యారు

# ఈఎంఆర్ఎస్ విద్యార్థులకు వైద్య పరీక్షలు

**కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహణ**

**జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రజిత**



**(రాజన్న సిరిసిల్ల తెలంగాణ తేజ) 08 ఆగస్టు**

, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో పీ హెచ్ సీ డాక్టర్ సారియా  అంజుమ్, ఆర్బీఎస్ కే వైద్య సిబ్బందిఎల్లారెడ్డిపేట మండలంలోని దుమాలలోని ఏకలవ్య గురుకుల మోడల్ రెసిడెన్షియల్ (ఈఎంఆర్ఎస్)లో ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించిన్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రజిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనుమానితులకు రక్త పరీక్షలు చేశారు.పలువురు విద్యార్థులకు జలుబు, దగ్గు సమస్యలు ఉన్నాయని పీ హెచ్ సీ డాక్టర్ సారియా  అంజుమ్ నిర్ధారించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, చేతులు శుభ్రంగా కడుక్కొని వేడివేడి ఆహారాన్ని తినాలని సూచించారు. విద్యాలయం ఆవరణలో  నీటి నిలువలు లేకుండా చూడాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు సిబ్బందికి సూచించినారు. ఏకలవ్య గురుకుల పాఠశాలలో కలుషిత హారంతో కూడిన జ్వరాలు లేవనిడాక్టర్ స్పష్టం చేశారు.ఈ వైద్య శిబిరంలో వైద్యసిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలో
# భక్తిశ్రద్ధలతో బ్రహ్మోత్సవాలు!

**తెలంగాణ తేజ ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో**

శ్రీ వెంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా,ఈరోజు ఐదవ రోజున మహాపూర్ణహుతి,కలశ ఉద్వాసన, కుంభ ప్రోక్షణ, చక్రస్నానం వంటి మహా పుణ్య కార్యాక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ పవిత్ర కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ అక్క గారు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని, ప్రజల శాంతి, ఐక్యత, అభివృద్ధి కోసం ప్రార్థించారు.

# సీఎంఆర్ఎఫ్ కింద  సాయం మరింత సరళం

**125 మందికి రూ 33.52 లక్షలు మంజూరు  -  చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి**



**(రాజన్న సిరిసిల్ల తెలంగాణ తేజ) 08 ఆగస్ట్,**

ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్) కింద  సహాయం పొందడాన్ని ప్రభుత్వం మరింత సరళ తరం చేసిందని మన కొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఇల్లంతకుంట మండల పరిషత్ కార్యాలయంలో మండలానికి చెందిన 125 మందికి 33,52,000 రూపాయలు విలువ చేసే చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఆర్థిక సహాయం పొందడం గగనంగా మారిందని, దీంతో ప్రజలు సాయం కోసం ఎదురుచూస్తూ విసిగివేసారి పోయారన్నారు. ఇలాంటి పరిస్థితులు ఎదురు కాకుండా ఉండేందుకు ప్రభుత్వం ఆన్లైన్ విధానం ప్రవేశపెట్టిందని ఆయన చెప్పారు. దీంతో క్యాంపు కార్యాలయంలో సమర్పించిన అర్జీలను సత్వరమే ఆన్లైన్ చేయడం ద్వారా త్వరితగతిన ఆర్థిక సహాయం పొందే అవకాశం కలిగిందని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా సీఎం రిలీఫ్ ఫండ్ ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించి ఆర్థిక సాయం మంజూరు చేస్తున్నదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలో 18 విడతలుగా సీఎంఆర్ఎఫ్ మంజూరు చేయించినట్టు ఎమ్మెల్యే కవ్వంపల్లి వివరించారు. టిఆర్ఎస్ పాలనలో ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోని ఆ పార్టీ నాయకులు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండదండలు అందించాలని అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ మద్దతు తెలపాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,పార్టీ నాయకులు ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ఊట్కూరి వెంకటరమణారెడ్డి, పసుల  వెంకటి, చిట్టి ఆనంద రెడ్డి తోపాటు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు, కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.%ళి8:45 జూఎ, 8/8/202

# అత్యవసర వినియోగానికి ఎరువుల గోదాం ఏర్పాటు

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా - 100 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో అపెరల్ పార్కులో అందుబాటులోకి**

**జిల్లాలో రైతులకు సరిపడా ఎరువులు - ప్రారంభించిన కలెక్టర్, సిరిసిల్ల ఏ.ఎం.సీ చైర్ పర్సన్, డీఏఓ**

**(రాజన్న సిరిసిల్ల, తెలంగాణ తేజ) 08 ఆగస్టు ,**



జిల్లాలో అత్యవసర సమయంలో వినియోగించేందుకు ఎరువుల గోదాంను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్కులో 100 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఎరువుల గోదాంను ఏర్పాటు చేయగా, శుక్రవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగంతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ జిల్లాలో ఎప్పుడైనా.. ఎక్కడైనా అత్యవసర పరిస్థితిలో ఎరువులు కొరత ఏర్పడినప్పుడు అందజేసేందుకు ముందస్తుగా ఎరువుల గోదాం ఏర్పాటు చేసినట్లు వివరించారు. 100 మెట్రిక్ టన్నుల ఎరువులు బఫర్ లో అందుబాటులో పెడతామని తెలిపారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం మాట్లాడారు జిల్లాకు అవసరమైన ఎరువులు గతంలో కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల నుంచి మాత్రమే జిల్లాకు తెప్పిస్తున్నామని తెలిపారు. అత్యవసర సమయంలో ఎరువులు కావాల్సివస్తే ఇబ్బందులు ఎదురయ్యేవని గుర్తు చేశారు. ఈ ఇబ్బందులు అన్ని దూరం చేసేందుకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేక చొరవతో అపెరల్ పార్కులో 100 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఎరువుల గోదాంను ఏర్పాటు చేయించారని వెల్లడించారు. జిల్లాలో ఎరువులకు కొరత లేదని రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు.

# మందమర్రిలో రాఖీ పండుగ సంబరాలు

**అక్క చెల్లెల్లతో రద్దీగా మారిన ప్రధాన వీధులు - సోదరుల రక్షణకు రాఖీల అమ్మకాలు**

**మందమర్రి ఆగస్టు 08 (తెలంగాణ తేజ న్యూస్)**




అన్నదమ్ములు అక్కచెల్లెళ్ల మధ్య ఉన్న అనుబంధాన్ని ప్రేమకు ప్రతిరూపంగా పవిత్రమైన రాఖీ పండుగ సందర్భంగా అక్క చెల్లెల్లు తన సోదరుల క్షేమం కోరుతూ రాఖీలు కొనేందుకు దుకాణాల ముందు క్యూ కట్టాల్సి వచ్చింది. అమ్మానాన్నల ప్రేమ స్నేహితుల తోడు కలిపి పెనవేసుకున్న ప్రేమకు సోదరులకు రాఖీ కట్టి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని దీవెనలు అందిస్తూ, తోడ బుట్టినవాడు తోడై రక్షణ కల్పిస్తాడని ఇద్దరినీ కలిపే పవిత్ర పండుగ రోజుకు ముందే రాఖీల కొనుగోల్లతో మందమర్రి మార్కెట్ ప్రాంతమంతా పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. తోడబుట్టిన వారు జరుపుకునే ఈ పండుగ కాలానుగుణంగా వస్తున్న మార్పులతో ప్రేమ అనుబంధం రక్షణ క్షేమం అనే భావాలు ఉన్న బంధంతో పాలు పంచుకోవడంతో రాఖీల అమ్మకాలు జోరందుకున్నాయి. శ్రీకృష్ణుడి చేతికి గాయమైనప్పుడు ద్రౌపతి తన చీర కొంగు చింపి కట్టు కట్టడం ఫలితంగా ఆమెకు రక్షణ కవచంగా ఉంటానని ఇచ్చిన మాటతో ఈ పండుగ వచ్చిందని పురాణాల గాధలు తెలుపుతున్నాయి.

## పెద్దలు కుదిర్చిన సంబంధం

# ఇష్టం లేక యువతి ఆత్మహత్య

**తెలంగాణ తేజ,చొప్పదండి**



పెద్దలు కుదిరిచిన పెళ్లి ఇష్టం లేక యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన చొప్పదండి మండల కేంద్రంలో శు క్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం చొప్పదండి పట్టణంలోని జ్యోతినగర్ కి చెందిన వనపర్తి సంధ్య(27) అనే యువతి పెద్దలు కుదిరిచిన పెళ్లి సంబంధం ఇష్టం లేక శుక్రవారం ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య కు పాల్పడింది.ఈ ఘటనపై మృతురాలి తండ్రి వనపర్తి కనకయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చొప్పదండి ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు.

# సోషల్ మీడియాలో మనోబావలు దెబ్బ తినే పోస్టులు పెట్టిన ఇద్దరిపై కేసు  ఎస్ఐ సిరిసిల్ల అశోక్

**(రాజన్న సిరిసిల్ల తెలంగాణ తేజ) 08 ఆగస్ట్,**




ఇల్లంతకుంట మండలం ముస్కానిపేట గ్రామానికి చెందిన సామనపల్లి శంకర్ (కులం మాదిగ), కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కమిటీ సభ్యుడిని ఉద్దేశించి మన ఊరు మన మండలం అనే వాట్సాప్ గ్రూపులో ఇల్లంతకుంట గ్రామానికి చెందిన మహమ్మద్ సాదుల్ అనే వ్యక్తి పబ్లిక్ ప్లాట్‌ఫారమ్‌లో దురుసుగా, అవమానకరంగా వ్యాఖ్యలు చేసిన ఘటనపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు , అదేవిధంగా, నర్సక్కపేట గ్రామానికి చెందిన కొత్త రాజు అనే వ్యక్తి, మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణపై అసభ్యకరమైన మార్ఫింగ్ వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో పోస్టు చేసినందుకు అతనిపై కూడా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు, ఎస్సై మాట్లాడుతూ  "సోషల్ మీడియా " ద్వారా ఎవరు కూడా వ్యక్తి, పార్టీ, కులం లేదా ప్రాంతాన్ని అవమానించే విధంగా, అసభ్య రీతిలో లేదా వారి మనోభావాలను దెబ్బతీసే విధంగా పోస్టులు చేయడం లేదా ఫార్వర్డ్ చేయడం జరిగిన పక్షంలో, ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాము అని స్పష్టం చేశారు



# రాజమౌళి కోసం ఒడిశా నృత్యం

రాజమౌళి సినిమా అంటేనే ప్రత్యేకతల సమాహారం. ఇతరుల చిత్రాల్లో కనిపించని ఏదో ఒక మ్యాజిక్ రాజమౌళి సినిమాల్లో ఉంటుంది. అందుకే ఆయన సినిమాలకు ప్రపంచవ్యాప్తంగా అంత క్రేజ్. ప్రస్తుతం ఆయన మహేష్‌బాబుతో సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. '%బూవీదీ%29' వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తున్నారు. రీసెంట్‌గా ఈ సినిమా రెండో షెడ్యూల్ ఒడిశా హిల్స్‌పై జరిగిన విషయం తెలిసిందే. అక్కడ షూటింగ్ జరపడానికి బలమైన కారణమే ఉందట. తాజా సమాచారం ప్రకారం ఒడిశా నేపథ్యం ఈ కథలో కీలకమట. అందుకే.. అక్కడ పేరెన్నికగన్న 'మయూర్ భంజ్ ఛౌ' అనే నృత్యాన్ని నేర్చుకోవాల్సిందిగా ప్రియాంక చోప్రాకి ఆర్డర్ పాస్ చేశారట రాజమౌళి. దాంతో ఈ నృత్యంలో ప్రసిద్ధి చెందిన ఒడిశా కళాకారుడు విక్కీ భర్తయ ఆధ్వర్యంలో ప్రియాంక చోప్రా ఈ నృత్యాన్ని అభ్యసించారు. మూడు విభిన్న రీతుల్లో ఈ నృత్యం ఉంటుందని సమాచారం. ఈ నృత్యం కథలో కీలకంగా ఉంటుందట.ప్రియాంకకు నృత్యం నేర్పిన భర్తయా రీసెంట్‌గా ఈ విషయాన్ని ప్రస్తావించారు. 'ప్రియాంకకు నృత్యం నేర్పడం గొప్ప అనుభవం. నృత్యాన్ని అభ్యసించడంలో ఆమె చూపించిన ఆసక్తి నిజంగా స్పూర్తిదాయకం. పెద్ద హీరోయిన్‌ని అన్న భావన తనలో ఎక్కడా కనిపించలేదు. ఈ ప్రతిష్టాత్మక ప్రయాణంలో నేనూ భాగం అయినందుకు సంతోషిస్తున్నా' అని తెలిపారు. ఆఫ్రికా అడవుల నేపథ్యంలో సాగే ట్రజర్ హంట్ మూవీ ఇదని ఇప్పటివరకూ వార్తలొచ్చాయి. ఇప్పుడేమో ఒడిశా నేపథ్యం అంటున్నారు. మరి వీటిలో నిజం రాజమౌళికే తెలియాలి.

# రాజా సాబ్‌లో స్పెషల్ సాంగ్..

## నాలుగుకి చేరిన హీరోయిన్స్ సంఖ్య



వరుస సక్సెస్‌లతో జోరు మీదున్న ప్రభాస్ ప్రస్తుతం డైరెక్టర్ మారుతీ దర్శకత్వంలో ది రాజాసాబ్ అనే సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాపై అభిమానులలో ఏ రేంజ్‌లో ఎక్స్‌పెక్టేషన్స్ ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మొదట ఈ కాంబోకు వ్యతిరేకంగా కొందరు విమర్శలు చేసినా, ఆ తర్వాత మారుతీ రిలీజ్ చేసిన అప్‌డేట్స్‌తో అందరు సినిమాపై పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు. ఓ వైపు షూటింగ్ పనులు చేస్తూనే మరోవైపు వరుస అప్‌డేట్స్ ఇస్తూ సినిమా పట్ల ఆసక్తి పెంచుతుంది చిత్ర బృందం. జూలై మొదటి వారం నుంచి ఈ సినిమా కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుంది. ఈ షెడ్యూల్‌లో ప్రభాస్‌పై కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. వీటితో పాటు, చిత్రానికి సంబంధించి మిగిలిన ఒకే ఒక్క స్పెషల్ సాంగ్ చిత్రీకరించనున్నారు. ఈ స్పెషల్ సాంగ్‌ను ప్రభాస్ మాస్ ఇమేజ్‌కు తగ్గట్టుగా, స్టైల్‌గా, గ్రాండ్‌గా రూపొందించాలని దర్శకుడు మారుతి గట్టి ఆలోచనలతో ఉన్నట్టు సమాచారం. సాంగ్ మరింత అట్రాక్టివ్‌గా ఉండేందుకు ప్రత్యేకంగా ప్లాన్ చేస్తున్నారు. మ్యూజిక్ డైరెక్టర్ తమన్ మొదట బాలీవుడ్ హిట్ సాంగ్‌ను రీమిక్స్ చేయాలనుకున్నప్పటికీ, ఆ ఆలోచనను వదిలేసి కొత్తగా స్వయంగా ట్రాక్ కంపోజ్ చేస్తున్నాడని టాక్. ఈ పాటలో ప్రభాస్‌కు జోడీగా స్టార్ హీరోయిన్ అవసరం ఉండటంతో, తొలుత నయనతారను సంప్రదించినట్లు వార్తలు వచ్చాయి. కానీ ఆమె ఈ ఆఫర్‌ను తిరస్కరించినట్టు సమాచారం. ఈ కారణంగా కొన్ని రోజులుగా ఈ పాటపై బజ్ తగ్గింది. కానీ తాజాగా కొత్త క్రేజ్ పెంచే న్యూస్ ఒకటి బయటకు వచ్చింది. బాలీవుడ్‌లో 'ఫెవికాల్ సే', 'చమ్మక్ చల్లో' వంటి స్పెషల్ నెంబర్లతో అదరగొట్టిన కరీనా కపూర్ ఈ పాట కోసం ఎంపిక చేసే అవకాశాలున్నాయని ఇండస్ట్రీలో జోరుగా చర్చ జరుగుతోంది. దర్శకుడు మారుతి ఆమెను స్పెషల్ సాంగ్ కోసం తీసుకోవాలనే ఆలోచనలో ఉన్నట్టు టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే ఈ చిత్రంలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ కథానయికలుగా నటిస్తున్న విషయం తెలిసిందే.



## ఇక రెండేళ్ల పాటు

# ఇక్కడే

పెళ్లి తర్వాత కెరీర్ పరంగా కాస్తంత నెమ్మదించిన అందాలభామ కీర్తి సురేశ్, ఇప్పుడు మళ్లీ స్పీడందుకున్నారు. కోలీవుడ్‌లో రెండు సినిమాలకు సైన్ చేసిన ఈ మహానటి.. టాలీవుడ్‌లోనూ రెండు సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారట. వాటిలో ఒకటి విజయ్ దేవరకొండ 'రౌడీ జనార్దన్' కాగా, రెండోది నితిన్ 'ఎల్లమ్మ'. రెండూ దిల్‌రాజు సినిమాలే కావడం విశేషం. కీర్తి సురేష్ 'మహానటి'లో విజయ్ దేవరకొండ 'ఆంటోని' అనే జర్నలిస్ట్‌గా నటించారు. అయితే.. కీర్తి సురేశ్‌తో కాంబినేషన్ సీన్స్ మాత్రం ఆ సినిమాలో ఉండవ్. ఆ విధంగా చూసుకుంటే కీర్తి, విజయ్ కలిసి నటిస్తున్న తొలి సినిమా ఇదే అవుతుంది. రవికిరణ్ కోలా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం రాయలసీమ నేపథ్యంలోసాగే యాక్షన్ ఎంటైర్టైనర్ అని సమాచారం. ఇక నితిన్ 'ఎల్లమ్మ' విషయానికొస్తే.. బ్లాక్‌బస్టర్ 'బలగం' తర్వాత వేణు యల్దెండి దర్శకత్వంలో రానున్న ఈ సినిమా..

# ఈ వయస్సులోను ఇంత అందమా..

తెలుగు, తమిళం, హిందీ సినిమాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ముద్దుగుమ్మ జెనీలియా డిసౌజా. ఎన్టీఆర్, రామ్ చరణ్ లాంటి స్టార్ హీరోల సరసన ఆమె నటించిన చిత్రాలు అభిమానుల హృదయాల్లో నిలిచిపోయాయి. 1987, ఆగస్టు 5న జన్మించిన జెనీలియా, 'తుజే మేరీ కసమ్' సినిమాతో బాలీవుడ్‌కు పరిచయమయ్యారు. ఇందులో హీరోగా రితేష్ దేశ్ ముఖ్ నటించారు. మొదటి సినిమా సమయంలోనే వీరిద్దరి మధ్య ఏర్పడిన పరిచయం కాస్త ప్రేమగా మారింది. ఆ ప్రేమ చాలా కాలం కొనసాగి, 2012లో ఇరు కుటుంబాల సమక్షంలో వారు పెళ్లి చేసుకున్నారు. తెలుగులో 'బాయ్స్' సినిమాతో అరంగేట్రం చేసిన జెనీలియా, 'బొమ్మరిల్లు', 'సాంబ', 'ఆరెంజ్', 'నా అల్లుడు' వంటి హిట్ చిత్రాల్లో నటించి తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యారు. ఆమె చేసిన పాత్రలు ఎంతో సహజంగా ఉండటంతో అభిమానులు జెనీలియాని తెలుగింటి అమ్మాయిగా భావించారు. ఇక జెనీలియా భర్త రితేష్ దేశ్ ముఖ్ రాజకీయ కుటుంబానికి చెందిన వ్యక్తి. ఆయన తండ్రి విలాస్ రావ్ దేశ్ ముఖ్ మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి. మొదట్లో వారి ప్రేమకు కుటుంబం ఒప్పుకోలేదు. కానీ జెనీలియా మంచితనానికి ఫిదా అయిన విలాస్ రావ్ వారి ప్రేమని అంగీకరించి పెళ్లి చేశాడు. ఇప్పుడు ఈ జంటకు ఇద్దరు కుమారులు ఉన్నారు. పెళ్లి తర్వాత కొన్నేళ్లు సినిమాలకు దూరంగా ఉన్న జెనీలియా, ఇటీవలి కాలంలో బాలీవుడ్ సినిమాలతో మళ్లీ రీ ఎంట్రీ ఇచ్చారు. ప్రస్తుతం హిందీలో వరుసగా ప్రాజెక్ట్స్ చేస్తూ అలరిస్తూ ఉంది. ఇక తాజాగా ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అందం, ఆకర్షణలో ఆమె ఇప్పటికీ అప్సరసే అన్నంతగా మెరిసిపోతుంది.ఈ ఏజ్‌లో కూడా జెనీలియా ఇంత గ్లామర్ ఎలా మెయింటైన్ చేస్తుంది అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం జెనీలియా పిక్స్ సోషల్ మీడియాని షేక్ చేస్తున్నాయి.



printed, published and own by: M.RAMESH, printed at : SATYANARAYANA PRINTERS THILAK ROAD KARIMNAGAR, PIN CODE 505001, TELANGANA STATE
place of publication H.NO: 6-6-288, SHARMANAGAR, KARIMNAGAR, EDITOR : M. RAMESH Cell No : 9000688122 RNI No : AP TEL/ 2008/25563.
Hyderabad Office : 10-2-617 Central Bank colony LB Nagar, Hyderabad- 500 075